COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం: తేది : 08.12.2015
విజయవాడ

## రైతు నాయకులపై అక్రమ కేసులు, జైలు – సిపిఐ(యం) ఖండన

ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని ఆందోళన చేసినందుకు ప్రకాశం జిల్లా పోలీసులు రైతు సంఘ నాయకులపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి కోర్టుకు హాజరు పర్చారు. కోర్టు వారిని 21తేదీ వరకు రిమాండ్‌కు పంపింది. పోలీసుల ఈ చర్యను సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటి తీవ్రంగా ఖండిస్తున్నది. తక్షణం కేసులు ఉపసంహరించుకొని, రైతు నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నది.

ప్రకాశం జిల్లా కొత్తపట్నం మండలంలో చాగంటి నరసారెడ్డి అనే రైతు అక్టోబరు 21న ఆత్మహత్య చేసుకున్నారు. ఆ రైతు కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఒంగోలులోని పొగాకు బోర్డు ఆఫీసు వద్ద రైతులు ఆందోళన చేశారు. దహన సంస్కారాల నిమిత్తం 20వేలు చెల్లించి తదుపరి సాయం నిబంధనల ప్రకారం చేస్తామని పొగాకు బోర్డు ఆర్.ఎం హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

దాదాపు ఆరు వారాల తర్వాత నిన్న పోలీసులు ఎనిమిది మంది నాయకులపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి కోర్టుకు హాజరు పరిచారు. రిమాండ్‌కు పంపిన వారిలో రైతుసంఘం జిల్లా కార్యదర్శి పెంట్యాల హనుమంతరావు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి గోపినాథ్, వైఎస్సార్‌సిపి రైతుసంఘం నాయకులు సుబ్బారెడ్డి, అంజిరెడ్డితో పాటు మరొక నలుగురు ఉన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని కోరడమే నేరంగా ప్రభుత్వం భావించడం అమానుషం. ప్రజాతంత్రవాదులు, రాజకీయ పార్టీలు ప్రభుత్వ చర్యలను ఖండించాలని సిపిఐ(ఎం) విజ్ఞప్తి చేస్తున్నది.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి